UTF
ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్
A.P.UNITED TEACHERS' FEDERATION
Ph No: **27677242;** Fax No: **27650366;email: aputf2000@yahoo.com**

ప్రచురణార్థం **తేది: 18.03.2013**

# విద్యారంగాన్ని విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం - యుటియఫ్ విమర్శ

రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌కనుగుణంగా విద్యారంగానికి కెటాయింపులు పెంచడంలో ప్రభుత్వం విఫలమైందని యుటియఫ్ అభిప్రాయపడుతున్నది. గత బడ్జెట్‌లో విద్యా శాఖకు 12.60% నిధులు కెటాయించగా, ఈసారి కేవలం 12.30% మాత్రమే కెటాయించారు. గత 3 సం॥ల కాలంలో వరుసగా 12.88%, 12.60%, 12.30% చొప్పున క్రమంగా కెటాయింపులు తగ్గించుకుంటూపోతున్నది. ప్రధానంగా విద్యాహక్కు చట్టం ప్రకారం 6-14 సం॥ల పిల్లలకు నాణ్యమైన విద్యను ఉచితంగా అందజేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిది. కానీ ఈ బడ్జెట్ కెటాయింపులు చూస్తే ప్రభుత్వం ఆ బాధ్యతను పూర్తిగా విస్మరించినట్లు కనిపిస్తున్నది.

గత సంవత్సరం మొత్తం బడ్జెట్ 1 లక్షా నలభై ఆరు వేల కోట్ల బడ్జెట్‌లో ప్రాథమిక విద్యాశాఖకు 8013 కోట్లు, మాధ్యమిక (సెకండరీ) విద్యాశాఖకు 7007.48 కోట్లు కెటాయించగా ఈ సంవత్సరం బడ్జెట్ 1 లక్షా 61వేల కోట్లలో ప్రాథమిక విద్యకు 8729.23 కోట్లు, సెకండరీ విద్యకు 7629.71 కోట్లు కెటాయించారు. అంకెలలో స్వల్పంగా పెరుగుదల కన్పించినప్పటికీ మొత్తం బడ్జెట్‌తో పోల్చినపుడు కెటాయింపులు తగ్గినట్లు స్పష్టమౌతున్నది.

రాజీవ్ విద్యామిషన్ (సర్వశిక్షా అభియాన్)కు కెటాయింపులలో సగానికి సగం కోత విధించారు. మధ్యాహ్న భోజనం, ఉచిత పాఠ్య పుస్తకాలు, దుస్తులు తదితర సౌకర్యాల కల్పనకు కెటాయించిన బడ్జెట్ కూడా ఏ మాత్రం అవసరాలను తీర్చేదిగా లేదని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎన్. నారాయణ, ఐ.వెంకటేశ్వర రావు అభిప్రాయపడ్డారు.

జాతీయ విద్యాకమీషన్ (కొఠారి కమీషన్) రాష్ట్ర బడ్జెట్‌లో 30% విద్యకు కెటాయించాలని సూచించి 4 దశాబ్దాలు గడిచినా ప్రభుత్వాలు అందులో సగం కూడా కెటాయించకపోవడం శోచనీయమని విమర్శించారు. సవరించిన అంచనాలతో విద్యారంగం బడ్జెట్ కెటాయింపును పెంచాలని యుటియఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎన్. నారాయణ, ఐ.వెంకటేశ్వర రావు డిమాండ్ చేశారు.

**(ఎన్. నారాయణ)**
**అధ్యక్షులు**

**(ఐ.వెంకటేశ్వరరావు)**
**సహాధ్యక్షులు**